GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 24-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# 15 రోజుల్లో చోరీ కేసు ఛేదన..
# బాధితులకు బంగారం అప్పగింత

- అమీన్పూర్ పోలీసుల చాకచక్యం నిందితుడి అరెస్ట్, 45 తులాల బంగారం రికవరీ
- సీసీ ఫుటేజ్ ఆధారంగానే నిందితుడి అరెస్ట్
- రూ.50 లక్షల విలువైన బంగారం రికవరీ చేసిన అమీన్పూర్ పోలీసులు
- బాధితులకు 45 తులాల బంగారం అప్పగింత
- నిందితుడిపై మొత్తం 24 కేసులు
- కాలనీవాసులకు పోలీసులు భద్రత పై పలు సూచనలు
- ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు తప్పనిసరి అమర్చుకోవాలి
- ఇళ్లలో నగదు, బంగారం నిల్వ చేయొద్దని లాకర్ లో దాచాలని సూచన
- సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలి
- హిల్ టాప్ హోమ్స్‌లో త్వరలో సీసీ కెమెరాలు
- పోలీసుల వేగవంతమైన దర్యాప్తుకు ప్రశంసలు
- వివరాలు వెల్లడించిన రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్

6లో



2లో

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం...

- యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేత
- కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# అక్రమ నల్లమట్టి లోడ్‌కు
# కమాన్ పట్టీల గండం..?



- అడ్డమొరిగిన పన్నెండు గిల్లల టిప్పర్.. డివైడర్ "డీ".!?
- అధిక లోడ్, మితిమీరిన వేగమే ఇందుకు కారణమా..!?
- పర్యవేక్షణ లేని ఈ అక్రమ కర్రె మట్టిపై నిఘా కరువు..!?
- రైతుల పేరు చెబుతూ.. లక్షల జాతర..!?
- ఇటుక బట్టీలలో బుగ్గిపాలవుతున్న సహజ వనరు..!?

2లో

ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సహజ వనరులు, భూమిని నమ్ముకున్న అన్నదాతలకు అండగా నిలవాల్సిన, సారవంతమైన చెరువు నల్లమట్టి నేడు అక్రమార్కుల పాలిట కామధేనువుగా మారింది. చింతపల్లి మండల పరిధిలో సాగుతున్న అక్రమ మట్టి మాఫియా దందా, మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. రైతుల పేర్లు చెబుతూ, వారి అవసరాల ముసుగులో, అనుమతుల పేరుతో రంగంలోకి దిగిన కొందరు దళారులు, ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. అనుమతులు కొంత అయితే, ఇష్టానుసారంగా మట్టిని తోడుతూ లక్షలు సంపాదిస్తున్నారు..!



# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం...

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్- 2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం, మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి బండి రమేష్ వినతి

**కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న భూ, రిజిస్ట్రేషన్, నిర్మాణ అనుమతుల సమస్యల పరిష్కారం కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్క అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వసంత్‌నగర్ పరిధిలోని సర్వే నెంబర్లు 145, 163కు సంబంధించిన ఐడిపిఎల్ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా ఆ ప్రాంతంలోని ఇళ్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, అంతేకాకుండా గత ఏడాది కాలంలో రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లకు కూడా నిర్మాణ అనుమతులు అధికారులు ఇవ్వడం లేదని బండి రమేష్ మంత్రికి వివరించారు. దీంతో గత 40 ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న స్థానిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇళ్ల నిర్మాణాలు ఆగిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు బండి రమేష్ తెలిపారు. సమస్య ఎక్కడ ఏర్పడిందో స్వయంగా అధికారులతో మాట్లాడి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

## అక్రమ నల్లమట్టి లోడ్ కు కమాన్ పట్టీల గండం..!?

చెరువుల్లోని సారవంతమైన నల్లమట్టిని పొలాలకు తరలించాల్సింది పోయి, ఇటుక బట్టీల నిర్వాహకులకు అడ్డగోలుగా అమ్ముకుంటూ, సహజ వనరులను బుగ్గిపాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా చింతపల్లి మండల పరిధి నుండి, హైదరాబాద్ వైపు భారీ లోడ్‌తో బయలుదేరిన 12 చక్రాల టిప్పర్ టిఎస్ 07 యూఈ 5346 మితిమీరిన వేగం, నిబంధనలకు విరుద్ధంగా నింపిన లోడ్ కారణంగా మాల్ యూనియన్ బ్యాంక్ ఎదురుగా ప్రమాదానికి గురైంది. మాల్ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ప్రయాణిస్తూ, అదుపు తప్పి కమాన్ పట్టీలు తొలగిపోవడంతో, పక్కనే ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టి అడ్డంగా ఒరిగిపోయింది. ఈ ఘోర ప్రమాదం తృటిలో తప్పినా, నిత్యం వందలాది భారీ వాహనాలు తిరిగే ఈ మార్గంలో, ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. అసలు సరైన అనుమతులు, కనీస వేబిల్స్ కూడా లేకుండా పగలు, రాత్రి తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ఈ అక్రమ నల్లమట్టిని హైదరాబాద్‌కు ఎలా తరలిస్తున్నాయనేది ఇప్పుడు మిస్టరీగా మారింది.!? నిత్యం పర్యవేక్షించాల్సిన మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, కంటిముందే ఇంత పెద్ద దందా సాగుతున్నా కనీసం పట్టించుకోకపోవడం, చెరువుల వద్ద నిఘా పెట్టకపోవడం వెనుక ఉన్న అసలు మతలబు ఏంటని, స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.!? అధికారుల మామూళ్ల మత్తా..!?రాజకీయ అండదండలే ఈ అక్రమ రవాణాకు ప్రధాన కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి, ఈ అక్రమ నల్లమట్టి దందాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటు, ప్రకృతి వనరులను దోచుకుంటున్న మాఫియాపై కోరడా ఝులిపించాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బోర్లగూడెం రిజర్వాయర్ కోసం జేఏసీ గళం

- దేవాదుల ప్రాజెక్టుతో 15 గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్
- రూ.2 వేల కోట్లతో రెండు టీఎంసీల రిజర్వాయర్ నిర్మించాలని విజ్ఞప్తి
- మహాముత్తారం జేఏసీ మండల కన్వీనర్‌గా ముక్కెర వెంకటస్వామి ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మండల కమిటీ ఎన్నికల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘాల జేఏసీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీక కిరణ్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా బోర్లగూడెంలో రెండు టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ఏర్పాటు చేసి మండలంలోని 15 గ్రామ పంచాయతీల రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోదావరి నది నుంచి రెడ్డిపల్లి, బోర్లగూడెం, నర్సింగాపురం, గొల్లబుద్ధారం ప్రాంతాల మీదుగా భారీగా నీరు తరలిపోతున్నప్పటికీ స్థానిక రైతులకు ప్రయోజనం కలగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లగూడెం రిజర్వాయర్ నిర్మాణానికి రూ.2 వేల కోట్లు కేటాయించి వెంటనే మంజూరు చేయాలని కోరారు. మండలంలో ఇప్పటికే మంజూరైన రహదారి పనులను గుత్తేదారులను పిలిపించి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేశారు. అలాగే చెరువుల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని తెలిపారు. శిఖం భూములు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ రాజాబాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, మందాల రాజిరెడ్డి, రాధారపు స్వామి, ముక్కెర వెంకటస్వామి, బోడ బాలాజీ, పంగా సంపత్, లింగమల్ల సడవల్లి రావు, మార్క రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కుల సంఘాల జేఏసీ మండల కమిటీ ఎన్నిక

అనంతరం నిర్వహించిన సమావేశంలో కుల సంఘాల జేఏసీ మహాముత్తారం మండల కన్వీనర్‌గా ముక్కెర వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో-కన్వీనర్‌గా లింగమల్ల సడవల్లి రావును ఎంపిక చేయగా, కోఆర్డినేటర్లుగా పోడెం దామోదర్, పంగా సురేందర్, పంగా సంపత్, బోడ బాలాజీ, పుట్టల మల్లయ్య, మూడెత్తుల రవి, తైనేని సంపత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.





## జన గణనకు అందరూ సహకరించాలి జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్... ఐఏఎస్

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సెంట్రల్ సెన్సస్ బృందంతో పాటు జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ మరియు డిప్యూటీ కమిషనర్, శేరిలింగంపల్లి, కలిసి ఖాజాగూడలోని జైన్స్ కార్డన్ క్రీక్ అపార్ట్‌మెంట్‌ను సందర్శించారు. జరుగుతున్న జనగణన కార్యకలాపాలను సమీక్షించి, క్షేత్రస్థాయి ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. జనగణన విజయవంతంగా అమలు కావడానికి ఖచ్చితమైన, పారదర్శకమైన, సమగ్రమైన డేటా సేకరణ ఆవశ్యకతను ఈ సందర్భంగా అధికారులు నొక్కి చెప్పారు. ఇంటింటి సర్వేలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడి, ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ జనగణన ప్రక్రియలో సహకరించి, సరైన సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సెంట్రింగ్ కార్మికుల డిమాండ్ల సాధన కై సమ్మె ఉధృతి ..

**మరో వారం కొనసాగింపు నిర్ణయం..**

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం కొండాపూర్ సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో చైర్మన్ విశ్వనాథ్ యాదవ్, ప్రెసిడెంట్ రాము యాదవ్, జనరల్ సెక్రటరీ సామ ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో సెంట్రింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. సెంట్రింగ్ రేటును రూ.51 పెంచాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డుల సౌకర్యం కల్పించాలని , ప్రతి నిర్మాణ స్థలంలో సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. మే 16 నుంచి ప్రారంభమైన ఈ సమ్మె 8వ రోజుకు చేరుకోగా, శనివారం కొండాపూర్ యూనియన్ తరపున సుమారు 200 మంది కాంట్రాక్టర్లు టూ-వీలర్ ర్యాలీ నిర్వహించారు. కొండాపూర్ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, అనంతరం ఇందిరా పార్క్ వద్ద కి చేరి దర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ సామ ఎల్లారెడ్డి మాట్లాడుతూ, "మా న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. అలాగే, సమ్మెను మరో వారం రోజుల పాటు కొనసాగించాలని ఈ రోజు సమావేశంలో తీర్మానించినట్లు నాయకులు తెలిపారు.




# యరుగండ్లపల్లిలో ఘనంగా జల సంచయ్-జన్ భాగీదారి కార్యక్రమం.

**భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- సర్పంచ్ సంతోష్ యాదవ్.**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జలశక్తి అభియాన్'లో భాగంగా, గ్రామంలో జల సంచయ్-జన్ భాగీదారి, అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో, జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ.. మే 11 నుండి జూన్ 10 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా, వర్షపు నీటిని పొదుపుగా వాడుకోవడం, భూగర్భ జల మట్టాలను పెంచడంపై, ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన అంశాలను వివరిస్తూ ఆయన మాట్లాడారు. సమతల కందకాలు, ఖండిత కందకాలు, కొండ వాలు ప్రాంతాల్లో నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించి, భూమిలోకి నీరు ఇంకేలా ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇంటి పైకప్పు వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, ప్రతి ఇంట్లోనూ మ్యాజిక్ సోక్ పిట్, కమ్యూనిటీ సోక్ పిట్లు నిర్మించుకోవడం ద్వారా, మురుగునీరు రోడ్లపైకి రాకుండా నివారించవచ్చని సూచించారు. ఎండిపోయిన, తక్కువ నీరున్న బోరు బావులను, శాస్త్రీయ పద్ధతిలో రీఛార్జ్ చేయడం ద్వారా, మళ్లీ జలకళ తీసుకురావచ్చని, చెరువుల, గ్రామాల్లోని పాత బావులను, చెరువులను పూడికతీసి పునరుద్ధరించడం ద్వారా, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. వాగులు, వంకలపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా, ప్రవహించే నీటిని అడ్డుకట్ట వేసి, పరిసర ప్రాంతాల్లోని భూగర్భ జలాలను పెంచవచ్చన్నారు.

# యువత కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ స్థలాల్లో పార్కుల నిర్మాణానికి డిమాండ్
- ఇండ్ల నంబర్ల సమస్యతో ప్రజలకు ఇబ్బందులు
- ఆధార్, ఓటర్ సేవల్లో జాప్యంపై ఆందోళన
- ప్రభుత్వ రోడ్ల ఆక్రమణలు అరికట్టాలి
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ
- ప్రజా సమస్యల పరిష్కారానికి మెట్టు శ్రీధర్ డిమాండ్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 23:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మినీ స్టేడియం, పార్కులను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రోడ్ల ఆక్రమణలను అరికట్టాలని, అలాగే ఇండ్ల నంబర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట కిషన్‌రావును కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, ఇస్నాపూర్ మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ స్థానిక యువత, విద్యార్థులకు క్రీడల్లో రాణించేందుకు కనీసం ఒక ఆట స్థలం లేదా మినీ స్టేడియం కూడా లేకపోవడం ఆందోళనకరమన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి క్రీడా వసతులు అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సాయంత్రం వేళల్లో ప్రశాంతంగా గడపడానికి, వ్యాయామం చేసేందుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి పార్కులను ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపాలిటీలో కొత్త ఇంటి నంబర్ల కేటాయింపులో ఏర్పడిన గందరగోళం వల్ల ప్రజలు ఆధార్, ఓటర్ ఐడీ, విద్యుత్ కనెక్షన్లు మరియు ప్రభుత్వ పథకాల దరఖాస్తుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యను మున్సిపల్ రెవెన్యూ విభాగం ప్రత్యేక చర్యలతో వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కొంతమంది వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ రోడ్లు, ఖాళీ స్థలాలను ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. దీనివల్ల రోడ్లు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతుల గోసలు ఎన్నడూ తీరేనో

**-తెలంగాణ క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పృథ్వీరాజ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎదుల్లగూడెం ఆర్రూరు వేములకొండ గ్రామాల ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి రైతులు వారు పడుతున్న బాధలు వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్,మాట్లాడుతూ నెత్తిపైన గడ్డిమోపులు జేబులో వడ్లగింజలు కళ్ళం నిండా గింజలు ఉన్న రైతన్న నీపళ్ళెం నిండా మెతుకు లేదో రైతన్న అనే సాహిత్యం ఇప్పటికీ ఉందని రైతులు తమ పంటను అమ్ముకోవడానికి అరిగోసలు పడుతున్నారని సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు అప్పుల పాలు అవుతున్నారని తరుగు పేరుతో రైతులను క్వింటాలుకు 4 ,5 కిలోలు,దోచుకుంటున్న ప్రభుత్వం చోద్యం చూస్తోందని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని ఈ చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఒక వారం రోజుల లోపల రైతుల పూర్తి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున్న రైతులను సమీకరించి ప్రభుత్వంను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్ సనత్ జయ సూర్య ఇజ్జమూరి రాము జక్కల మత్స్యగిరి కొత్త నరసింహా దుర్గం శంకర్ మనోహర్ కూకుట్ల లింగస్వామి వెంకట్ రెడ్డి గజ్జి ఐలయ్య ప్రశాంత్ పోలేబోయిన మమత లింగస్వామి శ్రీనాథ్ చెగురి వంశీరాజ్ సారగండ్ల మాచగిరి పెద్ద ఎత్తున పలు గ్రామాల రైతులు రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చేందుకే అన్నదానం చేస్తున్నాం

### హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్‌డ.

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** ఆకలితో అలమటిస్తున్న బడుగు బలహీన వర్గాలకు పాదచారులకు, చందానగర్ గంగారం లోని వివిధ షోరూం పని చేస్తున్న ప్రజలకు ప్రతి శనివారం సుమారు 3000 మంది కి అన్నదానం నిర్వహించడం హర్షణీయమని స్థానిక ప్రజలు అన్నారు. హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ లేకున్నా నియమ నిబంధనలు పాటిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నె సందీప్, గాలి కృష్ణ, రవి కుమార్, భాస్కర్, మధు సుధన్ రెడ్డి, మల్లేష్, విష్ణు మూర్తి, రవి, పీటర్, మారం ప్రసాద్, శంకర్, షర్ఫుద్దీన్, కిరణ్, విజయ్, సంతోష్, ప్రకాష్, దత్తు, సురేష్, నక్క శ్రీను, హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నాలుగో శనివారం అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంత అన్నదాన కార్యక్రమంలో భాగంగా 4వ శనివారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అవసరమైన వారికి ప్రేమతో, సేవాభావంతో అన్నదానం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.




# పేదలకు ఆరోగ్య భరోసా.. 'సీఎంఆర్ఎఫ్'

- 150 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేత

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ. 44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాం**

అనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్, కాంపాటి వెంకన్న, మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ సేవలో నర నారాయణుడి పాత్ర పోషించిన సంఘ్




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సమాజంలోని ప్రతి మనిషిలోనూ నారాయణుడిని చూస్తూ సేవయే పరమావధి అనే సిద్ధాంతంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పనిచేస్తుందని లోహియా గ్రూప్ అధినేత కన్నయ్య లాల్ లోహియ తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) గత 100 సంవత్సరాలుగా దేశం కోసం, ధర్మం కోసం నిస్వార్థంగా సేవ చేస్తూ స్వామి వివేకానందుడు ఆశించిన యువశక్తిని తయారు చేస్తోందని, పంచ పరివర్తన ద్వారా హిందూ సమాజంలో తామంతా ఒక్కటేనన్న భావనను కలిగిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన సంఘ శిక్ష వర్గ ( సామాన్య) సార్వజనికోత్సవంలో వక్తలు కొనియాడారు. నాదర్గుల్ లో ఉన్న విద్యా భారతి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సార్వజనికోత్సవం సంఘటనకు భారతీయతకు ప్రతిబింబమైన శిక్షార్థుల దేశభక్తిని ప్రతిభ పాటవాలకు వేదిక అయింది. సార్వజనిపోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోహియా గ్రూప్ అధినేత కన్నయ్య లాల్ లోహియా ప్రసంగిస్తూ ఆర్ఎస్ఎస్ సారధ్యంలో రాష్ట్ర చేతనకు నడుము బిగించిన స్వయం సేవకుల ముఖాలలో ఆ చైతన్యాన్ని తాను చూస్తున్నానని ప్రశంసించారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశ విభజన సమయంలోను జాతికి స్వయం సేవకులు అండగా నిలిచారని, విపత్తుల వేళ ప్రజలకు తోడుగా నిలిచి ఆకలి తీర్చడంతో పాటు ఔషధాలు అందించి అంతిమ సంస్కారాలు సైతం చేసిన సందర్భాలను తాను కళ్ళారా చూశానని, కేవలం దేశభక్తి గలవారు మాత్రమే ఇలా చేయగలరని అన్నారు. సంఘ్ లో ఏమి నేర్పిన అవన్నీ దేశం కోసమే తప్ప వ్యక్తిగతం కాదని, తాము వ్యాపారం చేస్తున్నప్పటికీ అది కేవలం లాభాల కోసం కాదని దేశ వికాసం కూడా అందులో భాగమై ఉందని కన్నయ్య లాల్ పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన విద్యా వికాసం గో సేవలకు వ్యాపారం రంగం ఉపయోగపడాలని తాను నమ్ముతానని, నర నారాయణ సేవ అని ఆర్ఎస్ఎస్ అదే చేస్తుందని వెల్లడించారు. ఈ శిక్షావర్గంలో శిక్షణ పొందిన వారంతా భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా నిలుస్తారని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ ఎర్ర నర్సింగ్ మాట్లాడుతూ నూరేళ్ల సంఘ ప్రస్తానాన్ని ప్రస్తావించారు. సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ బలిరాం హెగ్డే వార్ పుట్టుకతోనే దేశభక్తులని కలకత్తాలో విప్లవ సంస్థ అనుశీలన సమితిలోనూ ఆ తర్వాత నాటి కాంగ్రెస్ పార్టీలోనూ దేశం కోసం బాధ్యతలను భుజానికి ఎత్తుకొని స్వాతంత్రం కోసం విప్లవ యోధులు సమరయోధులతో కలిసి పని చేసిన పరిస్థితులను వివరించారు. సువిశాలమైన సంపద భరితమైన మన భారతదేశం కేవలం గుప్పెడు మంది చేతుల్లో బంధీ కావడాన్ని డాక్టర్ తరచుగా ప్రశ్నించుకుంటూ చివరికి హిందూ సంఘటన ఇందుకు సరైన నిర్ణయమని నమ్మి 1925లో కేవలం ఐదుగురు ఆరుగురితో సంఘ్ ను ప్రారంభించారని ఎన్నో పరిహాసాలు, నిరుత్సాహపూరితమైన మాటలు ఎదురైనప్పటికీ లెక్క చేయక ముందుకు నడిపించారని నర్సింగ్ వివరించారు. సంఘ్ పై మూడుసార్లు నిషేధం విధించినప్పటికీ దృఢమైన సంకల్పంతో వాటిని దాటి ముందుకు రావడమే గాక చైనా యుద్ధం జరిగినప్పుడు స్వయం సేవకులు త్యాగనిరతిని నాటి ప్రధాని నెహ్రూ కొనియాడి 1963లో రిపబ్లిక్ డే కవాతుకు ఆహ్వానించిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అలాగే ఎమర్జెన్సీ నాటి నిషేధం సంఘ కార్యకర్తలు ఎదుర్కొన్న సవాళ్లు కృతనిచయం. 1992లో రామాలయ ఉద్యమ సమయంలో చోటు చేసుకున్న మరో నిషేధం దానిని సైతం అధిగమించిన వైనాన్ని నర్సింగ్ తెలిపారు.

# హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించిన భార్య, ప్రియుడు మరియు ఆమె అక్కను అరెస్ట్ చేసిన చందంపేట పోలీసులు

**చందంపేట న్యూస్ మే 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తేది 19-05-2026 న చందంపేట మండలం బిల్డింగ్ తండాకు చెందిన రమావత్ నర్సింహ (51) తెల్దావరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన తన మోటార్ సైకిల్‌తో కిందపడి మృతదేహంగా కనిపించాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న చందంపేట ఎస్ఐ లోకేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుడి కుమారుడు రమావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు ప్రారంభ దశలో ఇది రోడ్డు ప్రమాదంగా కనిపించినప్పటికీ, పోలీసులు పలు కోణాల్లో విచారణ కొనసాగించారు. ఈ క్రమంలో మృతుడి రెండవ భార్య రమావత్ జ్యోతిపై అనుమానాలు వ్యక్తమవడంతో, డిండి సీఐ బీసన్న కేసును తదుపరి విచారణ నిమిత్తం స్వీకరించి, జ్యోతిని విచారించారు. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమావత్ జ్యోతి తన అక్క రమావత్ లక్ష్మి మరియు తన ప్రియుడు నేనావత్ రాజుతో కలిసి ముందస్తు పథకం ప్రకారం హత్య చేసినట్లు ఒప్పుకుంది. కేసు వివరాల ప్రకారం, నిందితులు ముగ్గురు కలిసి రమావత్ నర్సింహను ఎస్ఎల్‌బీసీ క్యాంపు నుండి తెల్దేవరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి సమీపంలోని కోరుట్ల శివారుకు తీసుకెళ్లారు. అక్కడ మృతుడికి మద్యం తాగించి, అనంతరం అతని నోరు మరియు ముక్కు మూసి హత్య చేశారు. తర్వాత ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతుడిని అతని మోటార్ సైకిల్ పక్కన పడవేసి సీన్ క్రియేట్ చేశారు. అంతేకాకుండా, మృతుడు గతంలో మోటార్ వాహనాల బ్యాటరీల దొంగతనాలకు పాల్పడేవాడని, అతనిపై దేవరకొండ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదై ఉన్న విషయాన్ని ఉపయోగించుకొని, ఘటన స్థలంలో ట్రాక్టర్ బ్యాటరీ మరియు పానర్‌ను ఉంచి, మృతుడు దొంగతనానికి వెళ్లి వస్తూ ప్రమాదానికి గురైనట్లు నమ్మించే ప్రయత్నం చేశారు. పోలీసులు సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణను వేగవంతం చేయగా, నిందితుల కుట్ర బయటపడింది. అనంతరం నిందితులైన రమావత్ జ్యోతి, రమావత్ లక్ష్మి మరియు





నేనావత్ రాజును అదుపులోకి తీసుకొని విచారించగా హత్య జరిగిన విషయాన్ని అంగీకరించారు.

**పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు :**

1) ఒక మోటార్ సైకిల్
2) రెండు మొబైల్ ఫోన్లు
3) ఒక ట్రాక్టర్ బ్యాటరీ మరియు పానర్
4) మృతుడికి మద్యం తాగించిన రాయల్ స్టాగ్ ఖాళీ క్వార్టర్ సీసా
5) ఎల్ఐసీ ఇన్సూరెన్స్ బాండ్...

**నిందితుల వివరాలు :**


1) రమావత్ జ్యోతి, భర్త: రమావత్ నర్సింహ, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: ఎస్టీ (లంబాడీ), నివాసం: బిల్డింగ్ తండా, చందంపేట మండలం
2) రమావత్ లక్ష్మి, భర్త: రమావత్ హన్మంతు, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: ఎస్టీ, నివాసం: పద్మారాం తండా, సిద్దాపూర్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.
3) నేనావత్ రాజు, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఎద్దుమిట్ట తండా, సిద్దాపూర్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.ఇట్టి కేసును దేవరకొండ డీఎస్పీ పర్యవేక్షణలో డిండి సీఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పీసీలు లచ్చు, నరసింహ, హెచ్‌జీలు యాదయ్య, రాందాస్ తదితర పోలీసు సిబ్బంది సమర్థవంతంగా ఛేదించారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఫ్యూచర్ సిటీపై హరీష్ రావు వ్యాఖ్యలు సరికాదు

- **జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపును అడ్డుకుంటారా**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, అభివృద్ధి విషయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ అనీ, తాము అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు అనడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, హరీష్ రావు వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవడం కోసమే హరీష్ రావు కుట్రపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు గత పదేళ్ళలో టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు,సివిల్ సర్వీసెస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫ్యూచర్ సిటీలో 500 ఎకరాల భూమి కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రస్తుత సమయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం పాత్రికేయుల్లో ఆవేదన, ఆందోళన వ్యక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. తమ రాజకీయ కక్షలు, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతిపక్ష నేతలు ప్రజల అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడం సరైంది కాదని, జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించబోయే ఫ్యూచర్ సిటీకి అడ్డుపడడం బీఆర్ఎస్ పార్టీ చేయబోయే పెద్ద తప్పిదమని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ళు అధికారంలో ఉండి జర్నలిస్టులకు ఏమీ చేయని ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు జర్నలిస్టుల సంక్షేమానికి అడ్డురావడం సరైంది కాదని అన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం, అల్మాస్‌గూడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్న మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహగౌడ్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి 2లక్షల 25వేల విలువైన వెండితో రూపొందించే హనుమద్భూషణం (తోక అలంకారం)ను సమర్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించబడింది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# ఈనెల 25న చలో నల్గొండను విజయవంతం చేయాలి



**చండూరు క్రైమ్ మిర్రర్:** చండూరు మండలం కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ గార్లు సంయుక్తంగా మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9% రిజర్వేషన్లు అమలవుతున్న విషయం మనందరికీ తెలిసిందే. కాబట్టి ఈ సాధించుకున్న ఫలాలను మాదిగ నిరుద్యోగులు,విద్యార్థులు సంపూర్ణంగా సద్వినియోగం పరుచుకునే విధంగా మందకృష్ణ మాదిగ గారు గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈనెల 25న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు. కావున మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జీ నల్లగంటి రమేష్ మాదిగ సభాధ్యక్షులుగా వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కూరపాటి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ ఎంఎస్పి గట్టుప్పల్ నాయకుడు బరిగెల లింగయ్య మాదిగ, మండల అధ్యక్షుడు సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ మాదిగ అశోక్ మాదిగ మహేష్ శంకర్ మాదిగ గిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు..

మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్, బిగ్ టీవీ సహకారంతో నిర్వహణ..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకేఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ ,బీకే ఎంక్లేవ్ కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రటరీ,మారబోయిన రఘునాథ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ,అనేక ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్ ప్రాంతంకు గర్వకారణంగా నిలిచారు.సేవా ప్రస్థానంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు అని తెలిపారు. సమ్మర్ కూలింగ్ స్టేషన్లు ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలుయలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్



కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, నిర్వాహకులను, వైద్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో వైభవ్,రావిపాటి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు), ధనుంజయ (జనరల్ సెక్రటరీ), విజయ భాస్కర్,నరేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,పద్మ ,సాయి కృష్ణ,మోహన్ రెడ్డి,ఎంసీ రెడ్డి,కృష్ణ,షా , కేవీరావు,మన్నేపల్లి సాంబ శివరావు, అట్టేపల్లి రాంప్రభు,రవీందర్ రెడ్డి,మిర్యాల ప్రీతం,కుమార్ ,రాంచందర్,రవి,శ్రీనివాస్ ముదిరాజ్, సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,శేఖర్ ముదిరాజ్,సింధూర,నవ్యశ్రీ,భాగ్య లక్ష్మి, శ్రీదేవి, జయ, నాజియా, విజయ, వెంకటేశ్వర్లు, బాబ్జీ,గోపాలకృష్ణ, ఎస్సీఆర్సీమూర్తి, శ్రీనివాసులు, సత్యనారాయణ,రాజేష్ ,మనీ,కార్తీక్, దినేష్ గౌడ్,గిరి, మహేందర్, లక్ష్మణ్ రావు,, నరేందర్, శ్రీనివాస్, చక్రపాణి, రాజేశ్వరి, సిహెచ్ సాంబయ్య , బాల మురళి, నవీన్, సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాండ్ర రామచంద్ర గౌడ్, వెంకటేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని,అశోక్ , నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్,శ్రీను , రవి, వెంకటేష్, నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, నరేష్, సంజయ్, ధన్రాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, సత్యనారాయణ, వలభనేని నరసింహరావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు.



## 15 రోజుల్లో చోరీ కేసు ఛేదన.. బాధితులకు బంగారం అప్పగింత

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 23:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించి బాధితులకు దొంగిలించబడిన బంగారాన్ని తిరిగి అప్పగించారు. ఈ మేరకు రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14వ తేదీన బందంకొమ్ము కాలనీలోని హిల్ టాప్ హోమ్స్‌లో వెంకటరమణ, భవాని దంపతులు ఇంట్లో లేని సమయంలో నిందితుడు మండ్ల శివ అలియాస్ ఎర్ర శివ ఇంట్లోకి చొరబడి సుమారు రూ.50 లక్షల విలువైన దాదాపు అరకేజీ బంగారాన్ని అపహరించాడు. నిందితుడు నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలానికి చెందినవాడని, జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి కూలీ పనులు చేస్తూ తరువాత దొంగతనాలకు అలవాటు పడ్డాడని పోలీసులు తెలిపారు. నిందితుడిపై మల్కాజిగిరి, సైబరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో కలిపి మొత్తం 24 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన అమీన్పూర్ పోలీసులు కేవలం 15 రోజుల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. కోర్టు అనుమతితో బాధితులకు సుమారు 45 తులాల బంగారు ఆభరణాలను మీడియా సమక్షంలో తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఏసీపీ శ్రీనివాస్ కుమార్ భద్రతపై పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లే సమయంలో ఇంటి వెలుపల లైట్లు ఆన్‌లో ఉంచాలని సూచించారు. ఇంట్లో నగదు, బంగారం నిల్వ చేయకుండా లాకర్లలో భద్రపరచాలని చెప్పారు. అలాగే సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. హిల్ టాప్ హోమ్స్ కాలనీలో త్వరితగతిన సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సీఐ పి. నరేష్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బాధితురాలు భవాని, కాలనీవాసులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి

**ఆత్మకూరు(ఎం),మే23/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి, గట్టు రాజు, గడ్డం హరిష్ శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శాలువా కప్పి పూల బొకె ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## కోమటిరెడ్డి వెంకటరెడ్డి జననం తెలంగాణ పేద ప్రజలకు ఒక్క వరం



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్



**ఆత్మకూరు(ఎం),మే23/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని పండ్లు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జననం పేద ప్రజలకు ఒక్క వరం.గత 35 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యువజన కాంగ్రెస్ నాయకునిగా అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర రాజకీయాలలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర వెంకన్నగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వెంకన్న జన్మదినం పేద మధ్యతరగతి విద్యార్థులకు యువకులకు పేద వర్గాల ప్రజలకు అన్నా అంటే నేనున్నానని విద్యాబుద్ధులు చెప్పించి ఉన్నత శిఖరాలకు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎనలేని సేవలు చేస్తున్న కోమటిరెడ్డి వెంకన్నకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని యాదాద్రి భువనగిరి జిల్లా పక్షాన వెంకన్నకు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాస్ చిన్న పోకల నాగరాజు,చిన్నగారి బలరాం,నువ్వుల రాజు, మసూద్,జంగిటి వరుణ్,దాసరి మధు,మణికంత,సాయి, మాధవరెడ్డి, సిద్ధూ, భాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# 24 గంటల్లో అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు.





**2.20 లక్షల నగదు రికవరీ, ఇద్దరు నిందితుల అరెస్ట్.**

**అక్రమార్కులకు సింహ స్వప్నంగా మారిన డిఎస్పీ శివరాం రెడ్డి.**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తూ, నేరగాళ్ల గుండెల్లో నిద్రపోతున్న నల్గొండ సబ్ డివిజనల్ డిఎస్పీ కె.శివరాం రెడ్డి, అద్భుతమైన వ్యూహ చతురతతో కేవలం 24 గంటల వ్యవధిలోనే, అంతరాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, డిఎస్పీ శివరాం రెడ్డి నేతృత్వంలో, నల్గొండ వన్ టౌన్, రూరల్ పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రెండు లక్షల ఇరవై వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్, పాస్ బుక్, దృష్టి మరల్చడానికి ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 19వ తేదీన తిప్పర్తికి చెందిన గాదె లింగయ్య అనే రైతు, నల్గొండ క్లాక్ టవర్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ నుండి ఒక లక్ష యాభై వేల రూపాయలను డ్రా చేసుకుని, తన బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకుని వెళ్తుండగా, ముఠా సభ్యులు బైక్ అడ్డం పెట్టి దృష్టి మరల్చి ఆ నగదును దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు కాగా, డిఎస్పీ శివరాంరెడ్డి రంగంలోకి దిగి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయన పర్యవేక్షణలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో, మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటయ్యాయి. డిఎస్పీ శివరాంరెడ్డి అందించిన దిశానిర్దేశం, వ్యూహాత్మక ఆలోచనలతో పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, నిందితుల ఫోటోలు, వాహన వివరాలను వేగంగా విశ్లేషించారు. ఈ క్రమంలోనే మే 21న నకిరేకల్ ఎస్బీఐ బ్యాంక్ వద్ద, మరో రైతు నుండి లక్ష నలభై వేలు కొట్టేసి పారిపోతున్న ఈ ముఠాను, డిఎస్పీ పక్కా ప్లాన్‌తో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న, సిఐ. రాజా శేఖర్ రెడ్డి, ఎస్సైలు సైదులు, సైదాబాబు, సిబ్బంది కలిసి నకిరేకల్ పరిధిలో పట్టుకున్నారు. పోలీసుల విచారణలో మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన కేశవ తేజ దొక్వల (20), ఒక మైనర్ బాలుడు పరారీలో ఉన్న రాహుల్ (ఎ-1) కలిసి సులువుగా, డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మక్తల్, మరికల్, నల్గొండ వన్ టౌన్, ఖమ్మం త్రీ టౌన్, నకిరేకల్ పరిధిలోని బ్యాంకుల వద్ద, అమాయకుల దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. బ్యాంకుల్లో రద్దీగా ఉండే సమయంలో నిఘా వేసి, బట్టలపై మురికి, దురద పౌడర్ చల్లడం, కింద నోట్లు పడ్డాయని చెప్పడం, ఆయిల్ కారుతోందని నమ్మించడం వంటి, ట్రిక్స్ ప్లే చేసి వీరు దొంగతనాలు చేస్తారని పోలీసులు గుర్తించారు. సమస్య తీవ్రతను గుర్తించి, అత్యంత వేగంగా స్పందించి, తన అద్భుతమైన పర్యవేక్షణతో, కేవలం 24 గంటల్లోనే ఈ అంతరాష్ట్ర ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన, డిఎస్పీ కె.శివరాం రెడ్డిపై జిల్లావ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆయన చూపిన చొరవ, కర్తవ్య దీక్ష పోలీసు శాఖకే గర్వకారణంగా నిలిచింది. డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో చాకచక్యంగా, పనిచేసి ప్రతిభ కనబరిచిన సిఐ. రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు సైదులు, సైదాబాబు, సిబ్బంది రబ్బాని, రాజు, శంకర్, అజ్మత్, అంజయ్య, కిరణ్, ఆంజనేయులను జిల్లా ఎస్పీ పవార్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే సమయంలో ప్రజలు బ్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ సూచించారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



- చివరి ప్రయాణంలో ఎవ్వరూ అనాథలు కాకూడదు
- మానవత్వాన్ని చాటిన ఎండిఆర్ ఫౌండేషన్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 23:** సంగారెడ్డి జిల్లా పరిధిలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్ మరోసారి సేవా కార్యక్రమంతో ముందుకొచ్చింది. బీహెచ్ఈఎల్ సమీప ప్రాంతంలో జీవనం సాగిస్తున్న సుమారు 60 ఏళ్ల వృద్ధుడు మృతి చెందగా, ఆయనకు సంబంధించిన కుటుంబ సభ్యులు లేదా వివరాలు లభించకపోవడంతో అనాధ మృతదేహంగా గుర్తించారు. ఈ నేపథ్యంలో ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆ వృద్ధుడి మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. చివరి ప్రయాణంలో కూడా ఎవ్వరూ అనాథలు కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఎండిఆర్ ఫౌండేషన్ ఇప్పటివరకు సుమారు 690 అనాధ మృతదేహాలకు చివరి సంస్కారాలు నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకుంటూ వస్తోంది. సమాజంలో గుర్తింపు లేకుండా మిగిలిపోయే మృతదేహాలకు గౌరవంతో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా సేవాభావానికి కొత్త నిర్వచనం ఇస్తోంది. ఈ సందర్భంగా స్థానికులు ఎండిఆర్ ఫౌండేషన్ సేవలను అభినందించారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు



**ఆత్మకూర్(ఎం),మే 23/క్రైమ్ మిర్రర్:** తల్లికి కూతురు తలకొరివి పెట్టిన ఘటన శనివారంయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. పల్లెర్ల గ్రామ మాజీ సర్పంచ్ లోడి పార్వతమ్మ (70)కు ఒక్కరే కూతురు భర్త భద్రాద్రి మరణించడంతో మానసికంగా వెధనకు గురై అనారోగ్యంతో బాధపడుతూ పార్వతమ్మ మృతి చెందింది. కుమారులు లేకపోవడంతో కూతురు కన్నీరు మున్నీరుగా విలపించారు. కూతురు నర్మదా తల్లి చితికి నిప్పు పెట్టి అంత్యక్రియలు నిర్వహించి రుణం తీర్చుకుంది. ఈ సంఘటన పలువురుని కంటతడి పెట్టింది.

## నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఎస్ఎస్‌కేఐ టీమ్‌కు ఘన విజయం

**జమ్మూ కాశ్మీర్‌లో కరాటేలో సత్తా చాటిన లోహిత్ మణి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 23:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ డివిజన్‌కు చెందిన క్రీడాకారులు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన కరాటే ప్రీమియర్ లీగ్ నేషనల్ స్థాయి టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎస్-ఎస్‌కేఐ టీమ్ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీ పడి మెడల్స్ సాధిస్తూ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ పోటీల్లో ఎస్ఎస్‌కేఐ టీమ్ మొత్తం 7 గోల్డ్, 8 సిల్వర్, 9 బ్రాంజ్ మెడల్స్ సాధించి తన ప్రతిభను చాటుకుంది. ప్రతి విభాగంలో క్రీడాకారులు ధైర్యంగా పోరాడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ విజయాల్లో తెల్లాపూర్‌కు చెందిన లోహిత్ మణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ ఒక సిల్వర్ మెడల్, ఒక బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. లోహిత్ ప్రదర్శన స్థానికంగా క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన మాస్టర్ అనిల్ కుమార్ పాత్ర కీలకమని క్రీడాకారులు పేర్కొన్నారు. ఆయన శిక్షణ, క్రమశిక్షణ, నిరంతర ప్రోత్సాహంతోనే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు స్థానిక క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు(ఎం),మే 23/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్,పిట్ట రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ మోటె రమేష్, మోటె మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య,వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్,అయ్యాడపు నర్సిరెడ్డి,ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్, ఎ పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు,నక్క యాదయ్య,మల్లం మల్లేష్,ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్య ప్రకాష్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# వివోఏల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

**వివో ఏల గౌరవ వేతనం..ఉద్యోగ భద్రత..పని బారం తగ్గించాలి**

**ఆరవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె**



**ఆత్మకూరు(ఎం),మే 23/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శుక్రవారం రోజు ఐకెపి వివోఏ రిజిస్ట్రేషన్ నెంబర్ 363/2025 , రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తమ హక్కులు సమస్యల పరిష్కారం సాధనకై సంఘటితమై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పోరాటానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో 8 మండలాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం శాంతియుత సమ్మె నిరసన కార్యక్రమం 6వ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జేఏసి ఉపాధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ , జిల్లా గౌరవాధ్యక్షులు జీ. యాదగిరి , జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష , బీసు భాగ్యలక్ష్మి , ఉపాధ్యక్షురాలు రజిత రాణి , జిల్లా కార్యదర్శి బండ రామ నర్సయ్య , కోశాధికారి వీరమల్ల సునీత పాల్గొని మాట్లాడుతూ వివోఏల సమస్యలను పరిష్కరిస్తామంటూ వివోఏల కుటుంబ సభ్యుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వివోఏల సమస్యలను పట్టించుకోక కాలయాపన చేయడం సరి కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సమస్యలు వివోఏ లకు కనీస గౌరవ వేతనం 20,000 ఇవ్వాలి , ఎస్.ఈ.ఆర్.పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి , అర్హులైన వివోఏలకు సిసి ప్రమోషన్లు ఇవ్వాలి , వివోఏ లకు సాధారణ బీమా సౌకర్యం కింద 20 లక్షల భీమా రక్షణ కల్పించాలి , ట్యాబ్ సౌకర్యం కల్పించాలి , జీవో 58 సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలను అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఈ శాంతియుత నిరసన సమ్మెను మరింత ఉధృతం చేసి డి ఆర్ డి ఓ , జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## నేటి యువతకి ఆదర్శముగా ఉన్న దేవని అభినందిశీచిన సామాజిక కార్యకర్త డా లక్ష్మీ వీరమల్లు



**ఆత్మకూరు(ఎం),మే23/క్రైమ్ మిర్రర్:** ఆకలితో అలమటించే వారికి అనునిత్యం తనకి తోచిన విధంగా వంద లాది మందికి ఎక్కడ వీలు అయితే అక్కడ 45 డిగ్రీల ఎండలో రోడ్డు మీద ఏదోఒక చెట్టు నీడను ఆసరా చేసుకుని వారికి ఉచితంగా అన్న ప్రసాదం అందిస్తూ ఎందరికో ఆదర్శ వంతంగా నిలుస్తున్నాడు ఒక సదారణ రైతు బిడ్డ సాఫ్ట్ వేరు ఉద్యోగి" దేవ".ఇతను ఈ రోజు ప్రముఖ సామాజిక కార్యకర్త దృష్టిలోకి వచ్చాడు. సమయం మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట ఒక్కడే వంట సామాగ్రితో రోడ్డు ప్రక్కన చెట్టు నీడలో సదురుతున్న విధానం చూసి చలించిన సామాజిక కార్యకర్త డా లక్ష్మివీరమల్లు దేవను పలకరించి వివరాలు అడిగి తెలుసుకొని వయస్సును ఎండను ఎండవేడిని సైతం లెక్క చేయక ఆ యువకునికి సహాయంగా నిలిచి వందలాది ప్రజలకు అతనితోపాటు వంట పాత్రలు కాలి అయ్యే వరకు వడ్డించి ఆయువకున్ని మనసారా అభినందించి అక్కడి యువతకు కూడా ఇట్టి విషయం చెప్పి సమాజంలో యువత పాత్ర చాలా కీలకం అని అన్ని రంగాలో పట్టు సాధిస్తూ సంపాదిస్తూ కాస్త ఇలాంటి సామాజిక సహాయం చేస్తూ ఆదర్శంగా నిలువాలి అని కోరారు.పెద్దలు కూడా ఈ వైపు ఆలోచన చేస్తూ చేతనైన సహాయ సహాకారం సమాజానికి అందివాలని విజ్ఞప్తి చేశారు.

## వల్లాల ఐలయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),మే23/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామానికి చెందిన వల్లాల రాములు తండ్రి వల్లాల ఐలయ్య మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటమాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, బిజెపి మండల నాయకులు సప్పిడి పురుషోత్తం రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఇంద్ర పార్క్ ర్యాలీగా సెంట్రింగ్ నాయకులు.. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

**జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) :** తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటే గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ఇంద్ర పార్క్ లో తలపెట్టిన దీక్షకు సంఘీభావంగా జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ కార్మికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. జగద్గిరిగుట్ట లేబర్ అడ్డా నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి ఇంద్ర పార్క్ కు వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేము ఎంతో కష్టించి పనిచేస్తామని మా కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మేము పనిలో ఉన్నప్పుడు ఏమైనా జరగరాని సంఘటన జరిగితే తమ కుటుంబానికి సరైన న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కార్డు, లేబర్ కి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రమాదం జరిగితే 25 లక్షల ఎక్స్గ్రేషియా, 50 ఏళ్లు దాటిన వారికి 3000 పింఛన్, స్కేర్ ఫీట్ కు రూ.50 చొప్పున పెంచాలని తమ వాదనలు తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం మాకు ప్రత్యేకమైన రాయితీ కార్డులు ఇవ్వాలని, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ క్యాషియర్ కేశవులు, సాయి సాగర్ ప్రధాన కార్యదర్శి, జె కృష్ణ , ప్రభాకర్, సిను, స్వామి, మాణయ్య, మోహన్ రావు, నరసింహ, బాలస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ డిమాండ్లకు మద్దతు ప్రకటించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, మే 23 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు, గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు మద్దతు కోరిన వెంటనే ధర్నా ప్రదేశానికి చేరుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కార్మికులను పరామర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.31 రూపాయల రేటును రూ.51 రూపాయలకు పెంచాలని, కార్మికుల కుటుంబాల భద్రత దృష్ట్యా 10 లక్షల నుండి రూ.20 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం పెంచాలని, అలాగే కార్మిక సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ,తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రమజీవుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు, కొల్లా శంకర్, బోగాదివెంకటేశ్వరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, మాధవ్ రావు, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

